‘కర్మ చెయ్యి, కానీ ఫలితం కావాలని అడక్కు’ అన్నది గీత. సమాజాన్ని తమ గుప్పిట్లో “స్వర్గ” సుఖాల్ని తమ వొడిలో, వుంచుకోవాలనుకున్న స్వార్థపరవర్గం దాన్ని రాజ్యాంగ హక్కుగా వాడుకుంది. శతాబ్దాలుగా సాగిన దౌర్జన్యం, దోపిడీ, యింకానా?

అర్ధరాత్రి, మిర్జాపల్లి స్టేషన్‌లో అజంతా ఎక్స్‌ప్రెస్ ఆగింది.

వారం రోజుల తర్వాత బండి వస్తోంది కాబట్టి జన సమ్మర్దం విపరీతంగా వుంది. ఇంజను నీళ్ళు తాగుతూ వుంది. ప్రయాణీకులంతా ఆకలి దప్పుల్ని తీర్చుకుంటున్నారు. బొలారంలో మిలిట్రీ బలగాన్ని ఎక్కించుకొని, మూడు గంటలు ఆలస్యంగా వచ్చింది మీటర్ గేజ్ అజంతా సుగాత్రి.

అంతటి జన సమ్మర్దంలోకూడా ఐదు గంటలూ భారత రాజకీయాల గురించి, ఆర్థిక సంక్షోభం గురించి, అధికార మార్పిడి గురించి, అంతర్జాతీయ పరిస్థితి గురించి తోటి మధ్య తరగతి ప్రయాణీకులతో వాదించి “దేశం ఈనాడు అంతర్యుద్ధ పరిస్థితుల్లో వుందికాబట్టే కాల్పులు. ఆందోళనలు. కాన్పూర్ పంత్‌నగర్ రాజహారాడాలీ, రమీజాబీ, బెల్లంపల్లి, ఇప్పటి అంబేద్కర్ యూనివర్శిటీ గురించిన మరట్వాడా తగాదాలు— ఈ పోలీసు మిలిట్రీ బలగాలు లేందే పరిపాలన సాగని పరిస్థితి జాతి జీవితంలోకి ప్రవేశించింది” అని హెచ్చరించి సెలవు పుచ్చుకుని ముగ్గురు మిత్రులు రైలుపెట్టె దిగారు.


జేబులు దులుపుకొని, రూపాయి కారు పూరీలు క్యాంటీన్‌లో కొని, తినే ప్రయత్నంలో వున్నారు- పూరీలు సంపాదించడమే యుద్ధం చేసినంత పనైంది. ఆకలి కొన్న ఆచారికి. గౌడ్ ఆ సాయంత్రం కొన్న “తాకట్టులో భారతం” పుస్తకం తిరగేస్తున్నాడు దాసు మంచినీటి సౌకర్యం చూసివచ్చాడు. ముగ్గురూ యువకులు. నిరుద్యోగులు, ఇంటర్వ్యూల పీడితులు. ఆచారి బి. ఏ., గౌడ్ బియస్సీ, దాసు బికాం.. అందరూ ఫస్టుక్లాసువాళ్ళే అయినా ఆరోజు బ్యాంక్ ‘వైవా’లో ఎవరూ నెగ్గలేదు. రాత పరీక్షలో నెగ్గారు. కాబట్టి నోటి పరీక్షకు పోయి. ఉత్త చేతుల్తో తిరిగివస్తున్నారు సొంతూరు నార్సింగికి.

ఆ ప్లాటుఫారంమీద అర్ధరాత్రైనా భారతదేశం ప్రత్యక్షమైంది- ఏడుస్తూ పోతూన్న పదేళ్ళు నిండని అన్న, చెల్లెళ్ళను పలకరిస్తే, క్యాంటీను దగ్గర అడుక్కుంటూవుంటే, లావటాయన కొట్టినట్టు చెప్పారు. దరిద్ర బాల నారాయణులు. ఆ పిల్లల తండ్రి చోరీ కేసులో ఇరుక్కుపోయి జైలుపాలయ్యాట్ట. పిల్లలు పుట్టకుండా వుండటానికి, తల్లి ఆపరేషను చేయించుకొని రోగాన పడిపోయిందట - గ్యాంగుమెన్ల దయతో బతుకుతున్నారట- అడుక్కు తింటున్నారట. రైళ్ళ రాకపోకలు నిలిచిపోవటంవల్ల సరిగ్గా తినక వారం రోజులైందట. కుక్కలతో పోట్లాడి స్టేషనులో ఎంగిళ్ళుతినే భావిపౌరుల దీనగాధకు ముగ్గురూ చలించిపోయారు. లోకం బాధ వారి బాధ! పూరీలతోపాటు మిగిలిన పైసలూ ఇచ్చి, మంచి నీళ్ళు తాగి, స్టేషను బయట పడ్డారు యువకులు. ఊరి వైపు నడుస్తున్నారు. ఏషియన్ డ్రామా చర్చించుకుంటున్నారు, ఆమడ దూరం నడుస్తున్నారు.

రాత్రి రెండుగంటల ప్రాంతంలో వూరు చేరేసరికి, వేణుగోపాలస్వామి దేవాలయంలో కృష్ణాష్టమి వేడుకలు జరుగుతున్నాయి. ముగ్గురూ గుడివైపే నడిచారు. అప్పటికే కృష్ణుడు పుట్టాడు. కృష్ణావతార మహాత్మ్యాన్ని పూజారి పెరుమాళ్ళయ్యగారు వివరించారు. పురజనులు యింకా యేమైనా వినడానికి సిద్ధంగానే వున్నారు. ఆ సంస్థానం రాజావారు దేవాలయ వంశ పారంపర్యపు ధర్మకర్త. ఐదొందల ఎకరాల ఆసామి. యాభై మైళ్ళ వైశాల్యందాకా ఏకచ్ఛత్రాధిపత్యం చేస్తూన్న మాజీ రాజు నేటి యం. యల్యే. ఆ రాజాగార్ని అందరూ దొర అంటారు. ఎన్నికల సందర్భంలోనే దొరవారి పేరు గోపాలరెడ్డి అని తెలుస్తుంది ఊళ్లో వాళ్ళకి. దొర మీసాల్లోనే దొర దర్పం ఉట్టిపడుతుంది. కృష్ణాష్టమి వేడుకలు దొర వంశాచారం. ఊరికి ఉపహారం. దొరవారు. స్వయానా ఆలయం వెండి ఊయలను ఊపుతున్నారు. బంగారు కృష్ణుడు పూలు. పండ్లమధ్య అంబాడుతున్నాడు.

దొరవారి కోరికమీద పూజారి కృష్ణ సందేశం వినిపిస్తున్నాడు- “మన దొరవారు కృష్ణ తత్వాన్ని జీర్ణించుకున్న స్థితప్రజ్ఞులు- కృష్ణావతార రహస్యమే భగవద్గీతలో భద్రమైవుంది. దాన్ని నాటి శంకర భగవత్పాదులు శ్రీమద్రామానుజులు మధ్వాచార్యులవారు చాటిచెప్పారు. నేటి తిలక్, గాంధీ, వినోబాలుకూడా గీతను కొలిచారు నెహ్రూకూడా గీతను చదివేవాడు. మొరార్జీగారికి, గీత కంఠోపాఠం. దొరగారు ఈ శ్లోకాన్ని తాత్పర్యంతో సహా ఈ గుళ్లో గోడలమీద రాయించారు.

“కర్మణ్యే వాధికారస్తే మాఫలేషు
కదాచన



మా కర్మ ఫలహేతు ర్భూర్మా తేసం
గో స్త్వ కర్మణి"

భక్తులారా! ఇది సాంఖ్యయోగం గీత రెండవ అధ్యాయంలో నలభై ఏడవ శ్లోకం అనగా "నీకు కర్మముల ననుష్ఠించుటయందే అధికారముగాని. ఫలమును పొందుటయందు అధికారములేదు. అనగా నిష్కామ కర్మ చేయవలె. అప్పుడే మోక్షం—" అని పెరుమాళ్ళయ్యవారు దొరవారి వైపు చూశాడు

ఊయల పట్టుదారం పూజారి కిందించి మైకు ముందుకు సాగాడు దొర. "నా ప్రియమైన జనులారా! ఈ రోజు తపాలా శాఖవారు ఈ శ్లోకంతో వున్న గీతోపదేశ ఘట్టాన్ని ప్రత్యేక తపాలా బిళ్ళగా విడుదల చేశారు. దాన్ని పెద చిత్రంగా

# మోఘలేష్ము కదోబవన!



జ్వాలాముఖి

మీరు ధ్వజస్తంభం వెదిక దగ్గర చూస్తున్నారు దాని భావం మీకు తెలియాలని అలా వుంచాను. తీర్థప్రసాదాలతోపాటు చిన్నచిన్న ఆ చిత్ర పటాల్ని పంచుతాం. అందరూ ఆ రా ధిం చా లి. ఇళ్ళలో. హక్కులని- సంఘాలు పెట్టి ఆందోళన చేయరాదు. మీ కర్తవ్యం మీ పనులు మీకు ప్రాప్తమున్నంత కూలీ ముట్టజెప్తాం అనవసరంగా అల్లరికిదిగరాదు. "ప్రతిఫలాన్ని ఆశించని కర్తవ్యమేముక్తి. అనిగీతాశ్లోకం చెబుతున్నది.

అని దొర కూచున్నారు. మంగళహారతిని మాణిక్యం పాడుతూంది శ్రావ్యంగా- ఆమె దేవదాసి - అలా ఎనిమిది మంది అష్టమహిషుల్లా దొ ర వా రి ఆస్థానంలో దేవుని పేర వదిలివేయబడ్డారు. తిండికి. గుడ్డకు లోటులేదు- అందరికీ పంటల మీద ధాన్యం వస్తుంది. అందరూ గోపాలరెడ్డి గారి ఇష్ట సఖులు - మాణిక్యం మాణిక్యమే- అసలు దొరసాని పక్షవాతంతో మంచాన పడివుంది - దొరవారికృష్ణతత్వం ఊళ్లో వాళ్ళకి తెలియంది కాదు

దొర మాటలు విన్న గౌడ్ గుడి కెదురుగావున్న తీగమల్లె చెట్టుకింద ఆచారితో మాట్లాడుతున్నాడు. జనం లేచి ముందుకు నడుస్తున్నారు.

"ఆచారీ దొ ర యె తు గ డ అర్థం అయిందా?"

"అర్థిక శాస్త్రం తత్వశాస్త్రం చదువుకున్నాను. ఆమాత్రం అర్థంకాదా గౌడ్!

కాని. మా నాన్నను చూస్తేనే జా తకాలం పశ్చాత్తుడు"
ంది"

"పెరుమాళ్ళయ్యవారు ఏం చెస్తారు? తలియకొ దోపిడీ ఆటమికి

"ఇ త్రముకే తెలిసి
విలం

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బి. ఎ. / బి. కాం. ఎంట్రన్స్. కరస్పాండెన్సు కోర్సులు / ఓరల్ (కాలేజి)

20 సంవత్సరములు పూర్తి చేసినవారు కోర్సులకు నేరుగా అర్హులు.

సంప్రదించండి :

డోరు నెం. 30-6-1.
ప్రేమ సమాజం దగ్గర.
విశాఖపట్టణం-4.

ప్రాస్పెక్టస్ : స్వయంగా పొందితే రు. 3/- ఎం ఓ. లేదా డి డి ద్వారా అయితే రు 3-50 చెల్లించాలి.

సినిమా డైరీ

తెలుగు సినీతారల అడ్రసులేకాక, వారి పుట్టినరోజులు, తొలి చిత్రాలు, హాబీలు గల సినిమాడైరీతోపాటు ఒక అందాల సినీనటి ఫొటో కావాలంటే 3రూ॥లు. కేవలం ఒక సినిమా డైరీ మాత్రమే కావాలంటే రూపాయిన్నర. ఈ క్రింది అడ్రసుకు మనియార్డరు చేయండి.

వై. కె. మూర్తి,
దాసరివారి వీధి, విజయవాడ-2.

SUVARNA

ఉచితము! ఉచితము!

తెల్లమచ్చలు

అన్ని రకాల మచ్చలను, ఎరుపు రంగును మా ప్రఖ్యాత మందు అయిదు రోజులలో మాన్పును. త్వరలోనే చర్మము మామూలు రంగు పొందును. ప్రచార నిమిత్తము ఒక పిసా మందు ఉచితంగా పంపబడును. వెంటనే వ్రాయండి. వివరాలకు.

Bharat Ayurvedashram
P.O. Katri Sarai (Gaya)

తెల్ల వెంట్రుకలు

హెయిర్ డై ద్వారాకాదు. మా సెంటెడ్ ఆయుర్వేదిక్ మన్ మోహిని హెయిర్ ఆయిల్ మీ వెంట్రుకలను శాశ్వతముగా ప్రకృతి సిద్ధమైన నల్లరంగు నిస్తుంది. ఆలోచనతో పనిచేసేవారి పాలిటి వరం.

ధర రు. 12/—
ఫుల్ కోర్సు రు. 31/—

JANATA AYURVED BHAWAN
(P) P.O. Lalbigha (Gaya)


విద్వాంసుల్లా నిలుస్తారు. ఈ జనమూ వారిని నమ్ముతుంది."

"ఆచారీ పొరబడుతున్నావ్. వారికీనా డైనా తినడానికి రుచిగల పులిహోర దొరుకుతుంది. ఇది ఆర్థిక నైజం. సాంఘికంగా వారీనాడు అగౌరవంగానైనా గుర్తింపబడతారు. ఈ పాటలు, పద్యాలు, వేడుకలు మున్నగు సాంస్కృతిక హడావిడి చాల ఆకర్షణీయంగా వుండడంవల్ల వారి జీవితపు వెలితిని పూరించి తాత్కాలికంగా నిరాశను తొలగించి, మైమరిపిస్తుంది. మత విశ్వాసాలు ఆర్థిక నైజాన్ని కప్పిపుచ్చి మభ్యపెట్టే తాత్విక భ్రమలు."

"మభ్యపెడుతూన్న ఈ జనాన్ని తిరిగి జీవిత నైజంలోకి తేవడమే సమస్య."

"సమస్యకాదు తక్షణ కర్తవ్యం. ఆర్థిక పోరాటాలే ఆ నైజాన్ని ముందుకు తేగలవు. అవి పిండరూపంలో వుండే రాజకీయ పోరాటాలు."

చర్చ సాగుతూండగా మంగళహారతి ముగుస్తుంది. పూజారి దొరవారికి శఠగోపంపెట్టి హారతి అందించి, దేవుడికేమాల వేసి తీర్థప్రసాదాలుయిస్తాడు. దొర నిష్క్రమణతో ఆకలిగొన్న భక్తులు బారులుతప్పి ప్రసాదంకోసం తోసుకపోతారు. దొరవారి వేత్రహస్తులు భక్తుల్ని అదుసుకుంటూ ప్రసాదిస్తూ వుంటారు.

దూరంనుంచే చూసిన పెదమాళ్ళయ్యవారు చిల్లులుపడ్డ శాలువా సవరించుకుంటూ కొడుకు దగ్గరికివస్తాడు. నఠ్యం పిలుస్తాడు

"నాయనా ముకుందా! వెళ్ళిన పని యేమైందిరా కాయా పండా?"

"గోపాలరెడ్డిని అవతార పురుషుణ్ణి చేసినవ్ గద. వాళ్ళ రాజ్యంలో పిందెలు కాదు మొగ్గలు చివుళ్ళుకూడా జీవితాలకుండవు."

"కోపతాపాలెందుకురా దొర నీడన బతుకుతున్నాం. ఆయన సిఫారసు చీటీ తీసుకెళ్ళమన్నాన. విన్నావా."

"నాయనా! ఆయనా సిఫారసు చేస్తాడా- 'పంతులూ! మీరు పట్నం చదువులు చదివితే గుడిగంట ఎవరు కొడ్తారు? గడివంట ఎవరు చేస్తార'న్నాడా! చిన్నాన్న కొడుకు గడి వంటకు బలైపోలేదు?"

"అంతే నంటావా? ఇక నిన్నో ఇంటివాణ్ణిచేసి కళ్ళు మూసే ప్రాప్తం లేదంటావా?"

"అలా అనకండి అయ్యగారూ. మంచి రోజు లొస్తాయి. మీరే నాలు గక్షింతలు మాలాంటివారి మీద వేస్తారు- మా పిల్లల్ని మీరే దీవిస్తారు"

"ఎవరు రామన్నగౌడేనా! ఏం రోజు లొస్తాయి? మీరు పట్టాలు పుచ్చుకొని మూడేళ్ళయింది? ఎన్ని దరఖాస్తులు తగలేశారు? అవునూ దాసు ఏడి?"

"ఇక్కడే ఎక్కడో వుంటాడు."

"ఆకలితో వున్నారు- పులిహోర మెతుకుల్ని పొట్టలో వేయండి."

"నెత్తుర కూడు తినం."

"ముకుందా! ఈ నాస్తిక్యం పనికి రాదురా! దొర మర్మమెరిగినదే కావచ్చు- దేవుడి ప్రసాదం కాదనకురా. ఆకలిమంట చల్లార్చరా."

"అయ్యగారూ ఇంట్లోనే చల్లాకూడు వడేస్తాం."

"మీ ఖర్మ. పదండి నేను దేవాలయం తాళాలు వేసివస్తాను"

"ఖర్మ అనకు నాన్నా - ఉతిశాఘలు."

"ఏమోరా వాదించలేను. మీ రంతా కొత్త మనుషులు, కొత్త ఆదర్శాలు" అంటూ పంతులుగారు తిరిగి దేవాలయం ప్రవేశించాడు. దాసుకోసం మిగతా మిత్రులు వెదుకుతూ గుడిముందు కోనేటి అరుగు చేర్తారు. జన సంచారం పలచబడింది. దాసు పరుగెత్తుకొస్తాడు

"ఏరా దాసు ప్రసాదం కోసం పోయావా."

"ఆచారీ, మాడి ప్రసాదం నీకు తెలియనిదా?"

"అదా సంగతి. ఏమిటి తాజా వార్త?"

"మనం వచ్చింది. చూసింది దొర కూతురు శకుంతల- సైగ చేసి పిమ్మంది- ధ్వజస్తంభంవద్ద తొక్కిసలాటలో కలుసుకున్నా- చీటీ ఇచ్చింది- చదవరా."

"దాసూ మా నాన్న నన్ను బలవంతాన ధర్మారం దొర కొడుకు మహీపాల్‌రెడ్డికి అంటగడుతున్నాడు. లక్ష కట్నంతో-అలా చేస్తేనే ఈసారి జిల్లా పరిషత్తు ఛైర్మన్ అవుతాడట మా నాన్న. ఆ పెళ్ళవుతే నేను చచ్చేది ఖాయం. రేపు సాయంత్రం ఉట్ల పండగ సాగుతూండగా నేను తప్పించుకు వస్తా- గడి వెనకతలుపు దగ్గరుండు. పట్నం పోదాం. ఆ తర్వాత ఎట్లనన్న బతుకొచ్చు. తప్పక రా. భయపడకు- ప్రేమకు పరీక్ష- అది గెలవాలి.

—నీ శకుంతల"

టార్చిలైట్ల వెలుగులో ఆ చీటీ చదివి ఆచారి, గౌడ్ ముఖం చూశాడు. గౌడ్ చాల గట్టివాడు. ఏ పనైనా పద్ధతి ప్రకారం చేయగల వ్యూహవేత్త, నిర్మాణ దక్షుడు. ఆచారి ఆలోచించగలడుగాని పథకంవేసి నిర్వహించలేడు. దాసు ధైర్యం సాటిలేనిది అంతా ఆలోచిస్తుండగా మాణిక్యం తీర్థ ప్రసాదాలతో పోతూ వుంటుంది.

"అక్కా అక్కా ఇటు రా" అంటూ గౌడ్ మాణిక్యాన్ని కోనేటి మెట్లమీదికి

దిగమని నల్గురూ ఎవరికీ కనిపించకుండా సమావేశమవుతారు. పథకాన్ని రూపొందిస్తారు. గౌడ్ విషయం చెబుతాడు.

"తమ్మీ, దొరకూతుర్ని లేవదీసుకుపోతే దొరతో గెలవగలమా. లగ్గం ఎట్ల చేస్తరు? దాసు ప్రేమ నెగ్గాలి కాని హరిజనుడు. శకుంతల రెడ్డి కూతురు.

"అక్కా నీకేం భయంలేదు. మిగతా మేం చూసుకుంటాం. యీ వూళ్ళో వంద మంది యువకుల్లేరా? వాళ్ళ సాయంతో రేపీపాటికి పెళ్ళి జరిపిస్తాం. ఆచారి పురోహితుడవుతాడు. నేను కన్యాదానం చేస్తా. కావలసింది పుస్తె, మట్టెలు."

"వళ్ళమ్మకునే నాకీ పుస్తెలెందుకు? తీసుకోండి- మట్టెలూ తీసుకోండి. పుస్తెలకు కొత్త పసుపుతాడు కట్టిస్తా. కొత్త చీర, రవికె ఇస్తా. దాసుకు ధోతిగుడ్డ చూస్త. కమీజు లక్ష్మన్నను అడుగుతా - యెట్లనన్న చేసి నూరు రూపాయలు సవరిస్తా, మిగతాది మీరు చూసుకోండి. దొర కూతురు నాకూ కూతురు లాంటిదే దొర ఈ రాత్రి నా దగ్గరికి రాడు- సావిత్రక్క దగ్గరికి పోతడు. రేపు సీత దగ్గరికి. మళ్ళీ గురువారమే వస్తడు."

"ఆకలౌతున్నది మిగతా మీ యింటి దగ్గరే."

"అవునుగని దాసు వయసు శకుంతల వయసు సరిగ్గా వుందంటరా."

"నా వయసు ఇరవైయారు, శకుంతల ఇరవైరెండు."

"అమ్మ దొంగ- అంత చూసి పెట్టినన్నమాట- సర్టిఫికెట్లు చేతుల పట్టుకోండి. పులి మీసాలు పీకుతున్నరు."

"దొర కాగితప్పులి అక్కా"

"ఆచారి తమ్మి నేను ముందు పోతా. ఆ తర్వాత మీరు రండి. అన్నం కూర వండుత మరి తమ్ముళ్ళు. శకుంతలకు మన సంగతి ఎవరు చెప్తరు?"

"రేపు పొద్దున్నె నీవే సందు చూసి చిటీ అందజేసిరా. అందులో పథకం రాసిపెడ్తాం."

"సరే భద్రం! నేను పోతున్న జాగ్రత్త. రెండో కంట పడొద్దు. మరొకడికి తెలియొద్దు. గౌడున్నడుకదు!" అని మాణిక్యం అభయహస్తంలా వెళ్ళిపోతుంది. మిత్రులు ఆలోచించుకొని లేస్తారు.

మిత్రులు ముగ్గురూ మెట్లెక్కి కోనేటి గట్టుమీదికి రాగానే సెటమాళ్ళయ్యవారు వెదుక్కుంటూ వస్తారు

"పిల్లల్లారా ఆకళ్ళు కావడంలేదా, గంట నుండీ వెదుకుతున్నా."

రంజాన్ పండుగలో ఎన్నోరకాల సూటింగ్స్, షర్టింగ్స్ వచ్చినవి. యువతరం కోరుకునే గ్వాలియరు మిల్లువారి డార్న్ప్యాఫ్, టెరివూలు, సిల్వర్ ఓక్, T. T. F. షర్టింగులు సరికొత్త డిజైన్లలో నేడే ఎన్నిక చేసుకోండి.

గ్వాలియర్ షూటింగ్స్ షోరూం (A C.)

"శ్రీలక్ష్మి", కొత్తగూడెం.

అరబ్ దేశాలలో ఉద్యోగం

ఖచ్చితమైన పద్ధతి, ప్రభుత్వ నిబంధనలు మరియు ఫీజులు తెలుసుకునే విధానం మీకు తెలిసినట్లయితే గల్ఫ్ దేశాలలో నేరుగా ఉద్యోగంను మీరు పొందవచ్చు స్త్రీలు / పురుషులకు స్కిల్డ్, సెమి స్కిల్డ్ మరియు అన్‌స్కిల్డ్ పనివార్లగా నెలకు మూడునుంచి పన్నెండు వేల రూపాయలవరకు జీతంపై ఉద్యోగావకాశాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఇటీవల చాలామంది నేరుగా ఉద్యోగాలు పొందారు. పూర్తి సమాచారం మరియు 800 విదేశసంస్థల యొక్క చిరునామాలు మరియు 100 మంది రిక్రూటింగ్ ఏజెంట్ల చిరునామాలు గల గైడు కొరకు ఇంగ్లీషు/హిందీలో మాత్రమే స్వంత చిరునామాగల కవరుతో మాకు వ్రాయండి.

GLOBE SERVICE INFORMATION CENTRE (REGD) (411)
WZ. H/24, New Mahabir Nagar NEW DELHI-110 018.




చిత్రకళ



స్థాపితం : 1957 ఫోన్ నెం. 846188

మీరు మీ ఇంటియందుండే తపాల పాఠములద్వారా చిత్రకళ నేర్చుకొని రెండు సంవత్సరములలో ఉత్తమ చిత్రకారులు కావచ్చును. మావద్ద భారతదేశము నుండియు, విదేశముల నుండియు అనేకమంది మనవిద్యాలయములో విద్యార్థులుగాచేరి ఉత్సాహంతో శిక్షణ పొందుచున్నారు.

మీరు కూడా ఈ సులభపద్ధతులలో చిత్రకళ నభ్యసింపుటకు సమ్మతింపుచున్నారా? వివరముల కొరకు తొమ్మిది పదిపైసల స్టాంపులను పంపండి

SANTHANU'S CHITRA VIDYALAYAM. (J)
179, Singanna Chetty St, Chindedripet, MADRAS-2.

"గీతోపదేశం విన్నాక ఆకలి పోయింది."

"ముకుందా నన్ను క్షోభపెట్టకురా, ఆ తల్లి బతికుంటే నాకు తిప్పలుండేవి కావు. పుణ్యాత్మురాలు వెళ్ళిపోయింది."

"అయ్యగారు మీరంటే యెవరికీ కోపం లేదు. మీలాంటి మంచి మనిషి వూళ్లో వుండడం మా భాగ్యం."

"అయితే ఏమంటావ్రా కూడు తినరా"

"అందుకే బయల్దేరుతున్నాం నాన్నా"

"అయ్యగారూ! ఈనాడు మీరు గీతా శ్లోకం వివరించారు. దొర మరీ మరీ ఆ శ్లోకార్థం నొక్కి నొక్కి చెప్పాడు. కారణం ఆలోచించారా!"

"నాకేం రాజకీయం తెలుస్తుంది ?"

"గాంధీ, తిలక్, వినోబా, నెహ్రూ, అన్నావుగా"

"ముకుందా! తోచిందిచెప్పా, తెలియంది చెప్పండి."

"అయ్యగారూ కూలీ రేట్లు పెంచమని వ్యవసాయ కూలీలు మృగశిరకార్తె నుంచి గొడవ చేస్తున్నారా? ఆ రైతు కూలీ సంఘాన్ని దొర చీలదీస్తున్నాడా. పట్నం నుంచి కూలీల్ని తెస్తున్నాడా- అలా రాకుండా పట్నంలో నాయకులకు చెప్పి కార్మిక సంఘాల్ని హెచ్చరించికూడా వచ్చాం. కల్లుగీత కార్మికుల సంగతి మీకు తెలుసుకదా- దొర పొలాల్లో ఎన్ని వేల చెట్లున్నాయో తెలుసా! గీత కార్మికులు చెట్లమీద సగం హక్కైనా ఇమ్మనిపోయిన చలికాలంలో కోరారా. వారిమీద దొర కేసులు బనాయించాడా! కూలివాళ్ళ పొట్టలు గొట్టడానికే ఈ గోకులాష్టమి తంతు. అందులో మీరు పావుకాయ లయ్యారు."

"కాదు, దుర్యోధనునికి ద్రోణాచార్యుడిలా నిలిచాడు నాన్న."

"ఎంత అర్థం లాగారు మీరు. ఈ కాలపు పిల్లల ఆత్మ చైతన్యమేవేరు. కాని దొరని మీరు యెదిరించగలరా?"

"రేపటినుండి చూడండి అయ్యగారూ యెలా ప్రతిఘటిస్తామో. వాడ వాడను మేల్కొలుపుతాం. కూలి సంఘాల్ని గట్టి చేస్తాం. దెబ్బతిన్న ప్రాణాలు సంఘటిత పడేలా చూస్తాం. మేము ఉద్యోగాలు చెయ్యం. ఈ వూరే మా నిర్మాణం. మీరూ అన్యాయానికి పాపానికి వ్యతిరేకంగా ప్రజల్ని చైతన్యవంతుల్ని చేయండి. పురాణాల్లో కొత్త కథలు వెదకండి."

"అవును నాన్నా, అధర్మ నిధనం నేటి నినాదం. దుష్టశిక్షణ, శిష్టరక్షణ నేటి అవసరం."

"ఏమోరా! నాకు భయమేస్తుంది. ఇది వరకు తెలంగాణా రైతుల పోరాట కాలంలో ఇటు దొర, అటు సైన్యాలు ప్రజల్ని పిట్టల్లా కాల్చారు."

"పిట్టలన్నీ ఏకమవుతే కాల్పులు ఎదురు తిరుగుతాయి."

"సరే కానీండి. ఈ పళ్ళయినా తినండి" అని అరటిపళ్ళిస్తాడు.

"తప్పక తింటాం, ప్రసాదమని కాదు, ఆహారమని."

"ముకుందాచారీ; అనవసరంగా వాదించకు. మేము ఇప్పుడే వస్తాం. మీరు పదండి" అంటూ గౌడ్ ముందుకు సాగుతారు. మిత్రులు వెంబడిస్తారు. కోడి కూస్తుంది. అయ్యగారు స్నానానికి కోనేరు దిగుతుంటారు సహస్రనామాలతో- అరటి పళ్ళు వలుస్తూ మిత్రులు మాణిక్యం ఇంటి దారి పడ్తారు వేగుచుక్క కాంతిలో.

* * *

ఉట్ల పండుగ ముగిసింది. ఉట్లుకొట్టిన వారు తీర్థ ప్రసాదాలు తీసుకుంటున్నారు. గుమాస్తా ఉట్లుకొట్టిన గోపాలకులకు రెండేసి రూపాయిల కూలీ ఇస్తున్నాడు. మూడైనా ఈయమని గోపాలకులు భీష్మించుకున్నారు- గడీ గుమాస్తా అవస్థ చెప్పరానిది.

"గల్లు గల్లున గంతిడిరారా
నందకుమారా
జగదేక మోహనాకారా గోపకిశోరా"

అంటూ మాణిక్యం అభినయిస్తూ పాట పూర్తిచేసి దిక్కులు చూస్తోంది. మేళ తాళాలతో పెళ్ళి ఊరేగింపు దైవ దర్శనానికి వస్తోంది. వెనక యువకుల జయ జయ ధ్వానాలు. కర్రసాములు కదిలి వస్తున్నాయి జాతరగా.

వధూవరులు దేవుని దగ్గరకు వచ్చి నమస్కరించారు. ఖంగుతిన్న పెరుమాళ్ళయ్యగారు కోలుకొని ఆత్రంగా దేవుని మెళ్లోంచి పూలమాలలు తీసి వధూవరులకు వేసి ఆశీర్వదించాడు. ప్రసాదం అందించాడు. అక్షతలు వేశాడు. తడబడుతూ వుప్పొంగిపోయాడు.

వధువు దొరవారి దగ్గరికి వెళ్ళి దండం పెట్టింది. యువకుల ఆనందోత్సాహాలు మిన్నుముట్టున్నాయి. దొర జలపాతాన్ని చూశాడు. విద్యుత్తును పిండుకో దలిచాడు.

"నా ప్రియమైన ప్రజలారా! మా అమ్మాయి శకుంతల దాసును వివాహం చేసుకో దలచినట్టు తెలియజేస్తే నేనే కన్యాదానం చేసేవాణ్ణి. ఈ రోజుల్లో వర్ణాంతర వివాహాలు జాతికి శ్రేయోదాయకాలు - నేను అభ్యుదయ కాముకుడను. మార్పును కోరే ప్రజానాయకుడను. నేను దాసును అల్లుడిగా స్వీకరిస్తున్నాను" అంటూ తన మెళ్లోని పులిగోరు బంగారు గొలుసు తీసి దాసు మెళ్లో వేసి, కౌగలించుకున్నాడు. దొర ఇద్దర్నీ గడిలోకి తీసుకెళ్తొంటే మాణిక్యం మంగళహారతి పాడుతూ ముందు నడుస్తోంది. జనం హర్షధ్వానాలు మిన్నుముట్టాయి. పథకం పారినట్లు ఆచారి సంతృప్తిపడుతూంటే గౌడ్ "తొందర పడకు - గడిలోకి వెళ్ళేదెట్లా" అని ఆలో



మీ జేబులో డబ్బుంటే మీరు చాలా తెలివైనవాళ్ళు. అందగాళ్ళు. పాట కూడా బాగా పాడతారు.

—యూదుల సామెత

* * *

మూడు కష్టమైన పనులేమిటంటే, రహస్యాన్ని రహస్యంగా ఉంచడం. తగిలిన గాయాల్ని మరచిపోవడం. విశ్రాంతి సమయాన్ని సద్వినియోగం చెయ్యడం.

—చైలాన్

* * *

పేరు ప్రఖ్యాతులు రాగానే మీరు మీ స్నేహితుల్ని మరవకపోవచ్చు. ఒకవేళ మరచిపోవడానికి ప్రయత్నించినా వాళ్ళు మిమ్మల్ని అలా చెయ్యనివ్వరు

—రోడ్నీ డెంజర్ ఫీల్డ్

* * *

మూర్ఖుడు తప్ప యితరులు నీటి లోతుని రెండు కాళ్ళతో కొలవరు.

—ఆఫ్రికన్ సామెత

* * *

జబ్బుపడని ఏ డాక్టరు మంచి డాక్టరు కాడు.

—కన్ఫూసియస్

* * *

విమర్శ తర్వాత వచ్చే ప్రశంస, కుంభవృష్టి ఆగగానే వచ్చిన సూర్యుడు ఇచ్చే అనుభూతి లాంటిది కల్గిస్తుంది.

—గోయత్

* * *

గుసగుసలే ఆడవాళ్ళ వయసు సరిగ్గా చెప్పడానికి సాధనాలు.

సేకరణ :

పి. శాంత, న్యూఢిల్లీ

చిస్తున్నాడు. ధ్వజస్తంభం మాటున.

* * *

గదిలో దాసు ఆ రాత్రి శకుంతలకోసం ఎదురుచూస్తున్నాడు. మాణిక్యం వేడుకలు కానిచ్చి వెళ్ళిపోయింది. జన సంచారం అంతఃపురంలాంటి పైగదిలో తగ్గింది. అది కోట. తలుపు తోసిన చప్పుడు. వచ్చింది తన ప్రేయసి- తన పాటల ప్రాణం. కాదు....గోరూడిన పులిదొర. వచ్చి తలుపేశాడు.

“అరేయ్ ........కొడకా ........ఎంత గుండెరా నీది. నా భవిష్యత్తు మట్టిపాలు చేస్తావురా” అంటూ చేతిలోని ఇనుప కమ్మీతో చితుకబాదుతాడు. వళ్ళు తెలియని ద్వేషం. వర్గకసి.

తలుపు తోసుకవచ్చిన శకుంతల- తన ప్రియుడు పాటల గంధర్వుడు ప్రేమ పతాక రక్తసిక్తమై నేలకూలి వుంటాడు. తండ్రి ఊగిపోయే పశుత్వాన్ని ధిక్కరిస్తుంది. కసి చల్లారని తండ్రి శకుంతల గొంతు నులిమేస్తాడు. శోభనపువధూవరులు శవాలైపోతారు.

* * *

మర్నాటి ఉదయం కోడి కూయలేదు. రెండూ శవాలు గడి దిగుడుబావిలో తేలాడుతుంటాయి. శవ పంచాయితీ కొచ్చిన పోలీసులు గడివారి సాక్ష్యాలు తీసుకొని “వరుడు నపుంసకుడని తెలుసుకున్న వధువు బావిలోపడి ఆత్మహత్యచేసుకుంది. పనికిరాని జీవితాన్ని బావిపాలు చేసుకున్నాడు వరుడు.” అని తేల్చి చెప్పేస్తారు. శవపరీక్ష అవసరం లేదని వెళ్ళిపోతారు.

ఊరి జన సమూహం ముందు భాగాన నడుస్తూ గౌడ్, ఆచారి, మాణిక్యం, పండు ముదుసలి పెరుమాళ్ళయ్యా వచ్చి, గడిలో జొరబడి, శవాల్ని స్వాధీనం చేసుకుంటారు. ఎదురించిన వారిని చితక తంతారు జనం. గడి తగులబడి పోతూండగా, ప్రేమ జీవుల శవాలు వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణం చేర్తాయి. శకుంతల, దాసుల శవాల్ని శృంగారించి జనం శవయాత్ర సాగిస్తారు వూరివారు.

రెండు శవాల్ని గౌడ్, ఆచారి, మాణిక్యం వారి మిత్రులూ మోస్తూ వుంటే పూజారి పెరుమాళ్ళయ్య జందెం తెంపి ధ్వజస్తంభం మీద వదేసి, శవాల ముందు నిప్పు పట్టి నడుస్తుంటాడు. శవాలు ప్రతి వాడలో ఆగగానే జనం పూలు తెచ్చి చల్లుతారు. ఆడవాళ్ళు గుండెలు బాదుకుంటున్నారు. అన్ని వీధులగుండా శవయాత్ర సాయంత్రం దాకా సాగుతుంది. పెళ్ళి జరిగిన హనుమాళ్ళ గుడి దగ్గర సభ జరుగుతుంది. గౌడ్, ఆచారి, మాణిక్యం పెరుమాళ్ళయ్య కన్నీటు మున్నీరై ప్రసంగిస్తారు. ఊరు ఊరు కదిలి నడుస్తుంది, అక్కడికి. ఊళ్ళో ఎవ్వరూ పొయ్యి రాజేయలేదు.

చెరువుగట్టున దహన సంస్కారం జరుగుతూండగా పోలీసులు దిగుతారు. చుట్టుముడ్తారు. ఆచారి, గౌడ్‌ల గాలింపు సాగుతుంది. పెరుమాళ్ళయ్యా మాణిక్యం వందలాది జనం నిర్బంధింపబడ్తారు.

కేసు విచారణ పట్నంలో సాగుతూంటుంది. పెరుమాళ్ళయ్యగారు కోర్టులో సాక్ష్యం చెబుతూ....

“నేను పురోహితుడను, పెళ్ళిళ్ళు చేయించేవాడిని. నా కళ్ళముందు నా పిల్లల్లాంటి దాసు, శకుంతల పెళ్ళి జరిగింది. దొర దుర్మార్గం రాక్షసుల్ని మించిపోయింది. వారిని హత్యచేసి ఆత్మహత్య అనిబుకాయించిండు. మేము గడిమీద దాడి చేసినట్లు కేసుపెట్టాడు. ఒక్కసారి ఆలోచించండి. మీ పిల్లలకూ అదే పరిస్థితివస్తే మీరేం చేస్తారు? నేనూ, మిగతావారు, అదే చేశాం. మీరేశిక్షైనా వేయండి మేం చేసిందానికి మాకు విచారం లేదు. మేము రాక్షసుణ్ణ హతమార్చలేకపోయామే అని విచారిస్తున్నాం. పాపి చిరాయువు- చూడండి. వాడి ముఖంలో మానవత్వం వుందా! కీచకుడు, నరకాసురుడు, దుర్యోధనుడు, రావణాసురుడు కలిసి ఒక రూపంలోకి వచ్చినట్టున్నాడు. ఈ దొర రాజ్యం నాశనం కావాలి. కొత్త తరం మీద ఆశలున్నాయి.” అని పెరుమాళ్ళయ్య కూచున్నాడు. జనం ఇసుకవేస్తే రాలకుండా వుంది. కలకలంచెప్పనలవి కాకుండావుంది.

మాణిక్యం సాక్ష్యం చెబుతూ.......

“నన్ను తెచ్చి దేవుడికి పెళ్ళిచేసి తానుంచుకున్నాడు దొర. దేవుడిపేర కట్టబడిన మంగళసూత్రం విప్పి నేనే శకుంతలకు పెళ్ళి చేయించిన. ఆ కొత్త దంపతుల్ని క్రూరంగా చంపిండు దొర. మీరంతా వాడిమాటే వింటున్నరు. మాకు శిక్షలు వేయండి. మేము చేసిందిన్యాయం, ధర్మం, మానవత్వం. ధర్మాన్ని రక్షించే ప్రభుత్వం వస్తేనే ధర్మం నిలిచి వుంటుంది. మా తమ్ముళ్ళు వళ్ళమ్మకో వీల్లేని నిజమైన ప్రేమల రాజ్యం తెస్తారని ఆశిస్తాను. ఆ ఆశతోనే ఉరికంబంపై వేలాడుతాం.”

నేరాన్ని అంగీకరించారు కాబట్టి పైకోర్టువారు నేరస్థులందరికీ యావజ్జీవ శిక్షను ఖరారు చేశారు. హింసాహింసల్ని తాత్వికంగా వ్యాఖ్యానించారు. అదొక ప్రజాస్వామిక చర్చ-

ఊళ్లో దాని దరిదాపుల్లో చెటుగుట్ట గాలించినా ఆచారి, గౌడ్ జాడలు తెలియడం లేదు రైతు కూలీలు పొలాలు ఆక్రమించుకుంటున్నారు. పంటలు కోసుకుంటున్నారు. గీత కార్మికులందరూ చెట్లకు అధికారులై ఈతల్ని, తాళ్ళనీ వశం చేసుకున్నారు. జాలర్లదే ఊరి చెరువు. వివిధ వృత్తుల వాళ్ళు ఏకమయ్యారు. కొత్త పిల్లల రాజ్యం కొత్త ఊపిరి పోసుకుంటున్నది. యాభై మైళ్ళ విస్తీర్ణందాకా కల్లోలిత ప్రాంతమైంది. దొర తిరిగి ఊరికిపోలేదు. ఊరు ప్రజలదైంది.

పెరుమాళ్ళయ్య జైల్లో చనిపోతే ఆ శవాన్ని ఊరికితెచ్చి ఊరేగించారు ప్రజలు. గుడిగోడలు పడిపోయినాయి. చెట్లు చీదుగుళ్లో పెరిగిపోయింది. ఆ గుడి ముందు నుండే పెద మనిషి శవయాత్ర సాగింది. సాయెబులు, కిరిస్తానీలు పరుగులు తీస్తూ శవాన్ని మోస్తున్నారు. ముందు మాలపిల్లవాడు నిప్పుపట్టా నడుస్తున్నాడు. గుడి చుట్టూ తిరిగి వీధిలోకి శవయాత్ర వచ్చేసరికి పడిపోయిన ధ్వజస్తంభం ముందుండే రాతి పలక మీది గీతా శ్లోకం ముక్కచెక్కలై కనబడుతూంటే, ఆచారి చిన్నాన్న కొడుకు చూసి చదివాడు. “మా ఫలేషు కదాచన”

వచ్చింది రంజాన్ పర్వదినము!
పర్వదినమున పరమానందపరుచు విమల్ వారి సర్వకొత్త శ్రేణిలో పోలిస్టర్ సూటింగ్స్ మరియు షర్టింగులకు దయచేయండి!
VIMAL
A RELIANCE PRODUCT
ఆరాధన